
Cover Page

**INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH**
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.03.102
www.ijmer.in

# "గిరీష్ కర్నాడ్"

డా॥ జె.విజయ్‌కుమార్ జీ

**సారాంశం:**


**భారతీయ నాటకరంగ నవ్యావిష్కరణలో ఆయన ఒక నిర్వచనం. ప్రాచీనతకు, ఆధునికతకు వారధి కట్టిన సృజనాత్మక నాటక కర్త. మన కాలపు సాంస్కృతిక ప్రస్థానంలో ఆయనది ఒక ప్రభావశీలమైన పాత్ర. ఆయన నటుడు, దర్శకుడు, పరిశోధకుడు, ఆచార్యుడు, చరిత్రకారుడు, విమర్శకుడు, సామాజిక కార్యకర్త, ఓ ప్రశ్నించే గొంతుక. ఈ బహుముఖ ప్రజ్ఞాశాలి "జ్ఞానపీఠాన్ని" అధిరోహించి సాహిత్య ప్రక్రియల్లో నాటకరంగ ఖ్యాతిని శిఖరాగ్రంపై నిలిపాడు. ఆయనే..."గిరీష్ కర్నాడ్".**

**ప్రతిపాదన:**

బహుముఖ ప్రజ్ఞాశాలి, సృజనశీలి, భారతీయ నాటక ప్రయోగ శిల్పి, నడిచే గ్రంథాలయం'కర్నాడ్', భారతీయ నాటకరంగ ఖ్యాతి కర్నాడ్, నాటక జ్ఞానపీఠం కర్నాడ్.

**నేపథ్యం:**

గిరీష్‌కర్నాడ్ 1938లో మహారాష్ట్రలోని 'మథేరన్' హిల్ ప్రాంతంలో సారస్వత కొంకిణీ కుటుంబంలో కృష్ణాబాయి, డా॥రఘునాథ్ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం మహారాష్ట్రలో సాగింది. పిల్లాడిగా ఉన్నప్పుడు తల్లిదండ్రులు కిరోసిన్ దీపాల ముందు కూర్చోపెట్టుకుని పౌరాణిక, జానపద కథలు చెపుతుంటే అందులోని పాత్రలు అతనికి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసాయి. తండ్రి వేలు పట్టుకుని బాలగంధర్వ నాటక మండలి, కేశోరావ్ భోలే నాటక మండలి ప్రదర్శించే మరాఠీ నాటకాలను చూసిన కర్నాడ్ మనస్సులో ఆ ప్రదర్శనలు చెరగని ముద్ర వేసాయి. ఆయన తండ్రి వృత్తిరీత్యా డాక్టర్ కావడంతో 1942లో కర్నాటక ప్రాంతమైన 'సిర్సీ'లో పనిచేయాల్సి వచ్చింది. అక్కడ కన్నడ యక్షగానాలు ఆయనను నాటకరంగానికి మరింత దగ్గర చేసాయి. ప్రేక్షకుడిగానే కాకుండా ఆ నాటక బృందాలతో కలిసి నాటకాలను ప్రదర్శించడంతో కర్నాడ్ తన ఆనందాన్ని వెతుక్కున్నాడు. కొంతకాలం తర్వాత వారి కుటుంబం 1952లో ఉత్తర కర్నాటక కు సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లే ధార్వాడ్ ను చేరుకుని స్థిర నివాసం ఏర్పరచుకుంది. కన్నడ భాషను, అక్కడి మాండలికాన్ని అమితంగా ఇష్టపడే కర్నాడ్‌ను ధార్వాడ్ ప్రాంతం ఆయనను గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దిందనే చెప్పాలి. ఉన్నత విద్యను ధార్వాడ్ లో పూర్తిచేసి 1954-58 మధ్య కాలంలో ధార్వాడ్ కర్నాటక కాలేజీలో బి.ఎ. గణితం డిగ్రీని పూర్తి చేసారు. ఆ తర్వాత పి.జి. డిగ్రీ కోసం ముంబాయికి చేరుకున్నారు. విదేశాల్లో ఉన్నత విద్య చదవాలని పరితపించిన కర్నాడ్‌కు లండన్ రోడ్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. 1960లో ఇంగ్లాండ్‌లోని 'ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చేరారు. అక్కడ ఫిలాసఫీ, పాలిటిక్స్, ఎకనామిక్స్‌లో మాస్టర్ డిగ్రీ చదువుకుంటూనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేవాడు. గొప్ప ఫాలోయింగ్ ఉన్న ఆయన విద్యార్థి నేతగా గుర్తింపు పొందాడు. ఈ ఆదరణతో కర్నాడ్ 1962-63లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి


Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.102
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf


సంఘం ఎన్నికల్లో పోటీ చేసి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఒక భారతీయుడు విదేశీ విశ్వవిద్యాలయంలో ఎన్నికల్లో గెలవడం ఒక అరుదైన విషయం. ఆయన భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కొంతకాలం చెన్నైలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి ప్రెస్‌లో మేనేజర్‌గా పనిచేసారు.

అయితే గిరీష్ కర్నాడ్ విద్యార్థి జీవితంలో ఒకవైపు చదువు, మరోవైపు నాటకం సమాంతరంగా సాగింది. ధార్వాడ్‌లో చదువుకుంటున్న సమయంలో ప్రముఖ విద్యావేత్త వి.కె.గోఖర్, సాహితీవేత్త కీర్తనాథ్‌కుత్ కోటేల ప్రభావం తనపై ఉందని అంటాడు. కర్నాడ్ ఒకరకంగా సాహిత్యం, నాటక అధ్యయనానికి ఆయనకు స్ఫూర్తినిచ్చింది వీరిద్దరే. ధార్వాడ్‌లోని 'మనోహర్ గ్రంథమాల' గిరీష్ కర్నాడ్‌కు కన్నడ, మరాఠీ, ఆంగ్ల సాహిత్యంతో పాటు భారతీయ నాటకాలను పరిచయం చేసింది. ఆయన సాహిత్య వికాసానికి ఈ గ్రంథమాల ఎంతో దోహదపడింది.

**నాటక ప్రస్థానం:**

గిరీష్ కర్నాడ్ తొలి రోజుల్లో ఆంగ్లంలో కవిత్వం, కన్నడంలో కావ్యాలు వ్రాయాలనుకున్నాడు. గణితం, ఆర్థిక శాస్త్రాల్లో ఎంతో ప్రతిభ కలిగిన ఆయన ఐఎఎస్ కావాలని కలలుకన్నాడు. అయితే బాల్యంలోనే తన మనసును ఆకర్షించిన యక్షగానాలు ముంబాయిలో చూసిన మరాఠి నాటకాలు, ఉన్నత విద్య కోసం లండన్‌కు వెళ్ళినప్పుడు అక్కడ చూసిన ఆధునిక నాటకాలు ఈ కలల విహారిని కళాత్మక సృష్టివైపు మళ్ళించాయి. 60ఏళ్ళ క్రితం తొలిసారి 'యయాతి' నాటకం వ్రాసి గిరీష్ కర్నాడ్ ఓ సంచలనమై కనిపించాడు. ఆ వరంపర 2018లో వ్రాసిన చివరి నాటకం 'రాక్షస తంగడి' వరకు దిగ్విజయంగా సాగింది. 'చదువుకున్న గణితం తనకు ఒక క్రమపద్ధతిని, లాజికల్‌గా ఆలోచించడం నేర్పిందని తర్వాతి కాలంలో ఆ విద్యే తన సృజనాత్మక నాటక రచనలకు దిశా నిర్దేశం చేసాయని అంటాడు కర్నాడ్!

ఆయన సృష్టించిన ప్రతి నాటకం కొత్త అంశాన్ని స్పృజించి ప్రేక్షకులకు తాత్వికతను భోదిస్తూనే, లాజికల్‌గా ఆలోచింపజేస్తుంది. ఆయన ముంబాయిలో పి.జి. డిగ్రీ చేస్తున్నప్పుడు స్వాతంత్ర్య సమరయోధుడు రాజగోపాలాచారి (రాజాజీ) వ్రాసిన 'మహాభారతం' చదువుతున్న క్రమంలో అందులోని 'యయాతి' కథ ఆయనను నాటకంగా వ్రాసేందుకు ప్రేరణ కలిగించింది. అయితే పురాణేతిహాసాల్లోని కథలను నాటకాలుగా, కావ్యాలుగా ఆవిష్కరించడం సాహితీ ప్రక్రియలో భాగంగానే కనిపిస్తుంది. ఆ స్ఫూర్తితోనే కర్నాడ్ తొలిసారిగా 1960లో 'యయాతి' నాటకాన్ని వ్రాసారు. మూలకథకు సమకాలీనతను జోడించి ఊహాకల్పనతో రచయిత నాటకానికి కొత్త సొబగులద్దాడు. నాటకంలో యయాతి పాత్రను కేంద్రంగా చేసుకుని నాటకం సాగుతుంది. ఇందులో కచ దేవయానుల ప్రస్థావన కనిపించదు. దేవయానితో పెళ్ళైన యయాతిని దాసిగా వచ్చిన శర్మిష్ఠ తన జాణతనంతో ఆయనను తనవాడిగా చేసుకుంటుంది. బాధతో కుమిలిపోతున్న దేవయాని తండ్రి శుక్రాచార్యుడితో యయాతికి ముసలితనం వచ్చేలా శాపం ఇప్పిస్తుంది. యయాతి కొడుకపుడు శుక్రాచార్యుడితో తండ్రి శాపవిమోచనాన్ని అర్థిస్తాడు. ఎవరైనా యౌవనాన్ని యయాతికి ధారపోసి ముసలితనాన్ని స్వీకరించవచ్చని శుక్రాచార్యుడు చెప్తాడు. ఈ అనివార్య పరిస్థితిలో 'పురు'కి తన యౌవనాన్ని తన తండ్రికి ధారపోసి వృద్ధాప్యాన్ని స్వీకరిస్తాడు. ఈ త్యాగంలోని అనౌచిత్యాన్ని ఎత్తిచూపి పురు భార్య చిత్రలేఖ ఆత్మార్పణ చేసుకోవడంతో నాటకం విషాదాంతంతో ముగుస్తుంది. యయాతి నాటకాన్ని 1961 ధార్వాడాలోని మనోహర్ గ్రంథమాల ప్రచురించింది. ఈ తొలి నాటకం గిరీష్ కర్నాడ్‌కు ఆధునిక నాటకకర్తగా పేరు తెచ్చిపెట్టింది.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.102
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

అన్ని భాషల్లోకి అనువదించబడి ప్రదర్శితమైంది. భారతీయ నాటకరంగంలో అప్పటికే బాదల్ సర్కార్, మోహన్ రాకేష్, విజయ తెండూల్కర్ లాంటి హేమాహేమీల సరసన గిరీష్ కర్నాడ్ పేరు కూడా చేరిపోయింది. ఆయన నుండి ఆవిష్కరించబడిన ప్రతి నాటకం ఒక కళాత్మకమే. సమకాలీన రాజకీయాలకు ముడిపెడుతూ ఒక సామాజిక స్పృహతో నాటక రచనలు చేయడంలో గిరీష్ కర్నాడ్ సిద్ధహస్తుడు. నాటక ఇతివృత్తానికి పౌరాణికాలే కాకుండా చరిత్రలో నుండి నాటకాన్ని వ్రాయలేమా అన్న చర్చ నుండి పురుడుపోసుకున్నదే గిరీష్ కర్నాడ్ వ్రాసిన 'తుగ్లక్' నాటకం. ఆయన మరో మొహంజదారో చరిత్రను చదువుతున్న క్రమంలో ఓ బలహీన చక్రవర్తిగా ముద్ర పడిన తుగ్లక్ జీవన ప్రయాణాన్ని ఇతివృత్తంగా తీసుకుని నాటకంగా వ్రాశాడు. వాస్తవానికి చరిత్రను పరిశీలిస్తే ఢిల్లీ నుండి దౌలతాబాగ్ వరకు సామ్రాజ్యాన్ని విస్తరించిన తుగ్లక్ పట్ల ప్రజల్లో హాస్య, వ్యంగ్య భావాలు ప్రస్ఫుటమవుతాయి. అయితే ఒక చారిత్రక వ్యక్తిని తీసుకుని సర్వ సాధారణ అభిప్రాయాలకు భిన్నంగా తుగ్లక్ లో వున్న మరో కోణాన్ని ఆయన వ్యక్తిత్వాన్ని కర్నాడ్ ఈ నాటకంలో ఆవిష్కరించాడు. తుగ్లక్ అపజయానికి ఆయన చుట్టూ వున్న వాతావరణమని, అవినీతిపరులైన అధికారులు, మత నాయకులు అతని పాలన మీద తీసుకొచ్చిన వత్తిడితో తుగ్లక్ బలయ్యాడని రచయిత ఈ నాటకం ద్వారా చర్చకు పెట్టాడు. 40 ప్రాంతాలతో ఒక కావ్యంలా ఆయన తుగ్లక్ నాటకాన్ని మలిచాడు. ఈ నాటకం సమకాలీన రాజకీయాలకు ప్రతిబింబమై వ్యంగ్యాత్మకంగా సాగుతుంది.

**భారతీయ నాటకరంగ ఖ్యాతి:**

1962-63 ప్రాంతంలో వ్రాసిన ఈ నాటకం కర్నాడ్‌కు దేశ వ్యాప్తంగా గొప్ప పేరు తెచ్చిపెట్టింది. ఈ నాటకాన్ని ముంబాయిలో ప్రఖ్యాత నాటక దర్శకులు అలక్ పతంసీ, ఎబ్రాహీం అల్కాజీ, అరవింద్ దేశ్‌పాండే, కలకత్తాలో శంబుమిత్ర, తెలుగులో ఆచార్య మొదలి నాగభూషణ శర్మ, కన్నడంలో సింహ వంటి వారు ప్రదర్శించారు. తాను వ్రాసిన నాటకాలన్నీ సాధారణ చర్చల్లోనే పురుడుపోసుకున్నాయంటాడు కర్నాడ్. ఆ క్రమంలో ఆవిష్కరిచబడింది 'హయవదన' నాటకం. 11వ శతాబ్దంలో సంస్కృతంలో వ్రాయబడిన 'కథాసరిత్సాగరం' మాతృకగా చేసుకుని 1940లో థామస్ మాన్ 'ట్రాన్స్‌పోస్ట్ హెడ్' గా వ్రాసిన నవలను ప్రఖ్యాత రంగస్థల దర్శకులు బి.వి.కారంత్ తో గిరీష్ కర్నాడ్ ఈ నవలను సినిమాగా తీస్తే బాగుంటుందని అన్నారట. దీనితో విభేదించిన కారంత్ మాస్కులు పెట్టి తలలు మార్చే ప్రక్రియతో నాటకం వ్రాస్తే అద్భుతంగా పండుతుందని సలహా ఇచ్చారు. ఇదేదో బాగుందని, ఈ ట్రిక్కును పాటిస్తూ 'హయవదన' పేరుతో నాటక రచనకు ఉపక్రమించాడు కర్నాడ్. హయవదన రెండు రూపాల సమూహంతో సగం గుర్రం, సగం మనిషి, మనిషి అంగాల్లో ఏది ముఖ్యం? శిరస్సా?, మొండెమా? దీనిలో దేనిది ఆధిపత్యం అనే రెండు కథలతో ఈ నాటకం సాగుతుంది. బుద్ధికి, శిరస్సుకి ప్రతీకగా దేవదత్తుడు, శరీర సౌందర్యానికి, దేహబలానికి రూపంగా కపిలుడు పాత్రలు సృష్టించబడ్డాయి. నాటకంలో వీరిద్దరు ప్రాణ స్నేహితులు. నాయిక పాత్ర అయిన పద్మిని తన భర్త బాగా బలసంపన్నుడై, సుందరాంగుడు, సకల కళా పరిపూర్ణుడు కావాలన్న కోరిక ఎంత వినాశనానికి దారితీస్తుందో హయవదన నాటకం తేటతెల్లం చేస్తుంది. ఈ నాటకంలో రచయిత జానపద ప్రకియలైన బొమ్మలాట, స్త్రీ మేళం, జానపద నాటకాన్ని ఆధునిక నాటక ప్రక్రియకు మలచడంలో కర్నాడ్ విజయం సాధించాడు. భారతీయ భాషల్లో ప్రయోగాత్మకంగా ఆవిష్కరించబడిన నాటకాల్లో 'హయవదన' ప్రథమంగా నిలుస్తుంది. ఈ నాటకం దేశ విదేశాల్లో ప్రదర్శితమై కర్నాడ్‌కు గొప్ప కీర్తిని తెచ్చిపెట్టింది. 'హయవదన'ను నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్.ఎస్.డి.) రిపర్టరీ-బృందం దేశవ్యాప్తంగా ప్రదర్శించారు. తెలుగులో తొలిసారి ఆచార్య మొదలి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.03.102
www.ijmer.in

నాగభూషణ శర్మ దర్శకత్వంలో హైదరాబాద్ డ్రమెటిక్ సర్కిల్ 'హయవదన' నాటకాన్ని ప్రదర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రంగస్థల శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం రంగస్థల శాఖ విద్యార్థులు ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. 1980లో బేగంపేటలోని ఒక కొండపై పరిసరాలకు అనువుగా ఆచార్య నాగభూషణ శర్మ 'తుగ్లక్' నాటకాన్ని ప్రదర్శించారు. ఆయన దర్శకత్వంలో 'నాగమండల', 'హయవదన' వంటి నాటకాలు రవీంద్రభారతి వేదికపై ప్రదర్శితమయ్యాయి. ఎ.ఆర్.కృష్ణ హైదరాబాద్‌లో నిర్వహించే  నట శిక్షణా శిభిరాన్ని కర్నాడ్ పలుసార్లు సందర్శించారు.

గిరీష్ కర్నాడ్ ఫుల్ బ్రైట్ స్కాలర్‌షిప్ హెూదాలో చికాగో యూనివర్సిటీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా కొంతకాలం సెవలందించారు. ఆ నమయంలోనే అక్కడి విద్యార్థుల కోసం ఒక నాటకం వ్రాయాల్సివచ్చింది. అదే విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఆయన మిత్రుడు ప్రొఫెసర్ ఎ.కె.రామానుజన్ చెప్పిన ఒక జానపద కథను ఆధారంగా చేసుకుని 'నాగమండలం' నాటకంగా వ్రాశారు. నాటకం ప్రధాన కథ ముందు ఒక ఉప కథతో ప్రారంభమవుతుంది. ఈ ఉప కథలో ఓ పాడుపడిన దేవాలయంలో ఓ వ్యక్తి రాత్రి జాగరణ చేయాల్సిన పరిస్థితుల్లో ఆలయంలో వెలిగే దీపాలు ఆయన దగ్గరకు వచ్చి నిద్రపోనివ్వకుండా ఓ కథను చెబుతామని చెప్పి ప్రధాన కథలోకి వెళతారు.

ఇందులో కొత్తగా పెళ్ళైన రాణి భర్తతో సంతోషంగా గడపాలనుకుంటుంది. కానీ భర్త నుండి ఆ ప్రేమను పొందలేకపోతుంది. భర్తను తనవైపు తిప్పుకునేందుకు గుడ్డి కురుడవ్వ ఇచ్చిన చెట్టు వేరును పాలల్లో కలిపి భర్తకు ఇవ్వాలనుకుంటుంది. ఆ పాలు ఎర్రగా మారితే భర్తకు ఏమైనా కీడు జరుగుతుందేమోనని భయపడి ఇంటి బయట వున్న పుట్టలో పోస్తుంది. అందులో ఉన్న సర్పరాజు ఆ పాలను తాగి రాణి పట్ల ప్రేమను పెంచుకుంటాడు. భర్త లేనప్పుడు సర్పరాజు భర్త రూపంలో వచ్చి రాణితో గడుపుతాడు. రాణి గర్భవతి అవుతుంది. కట్టుకున్న భర్త అనుమానిస్తాడు. రాణి తాను ఏ తప్పు ఎరుగనని పుట్టలోని పాముని పట్టుకుని ప్రమాణం చేస్తుంది. పాము కాటు వేయదు. ఊరివారంతా ఆమెను దేవతగా కీర్తిస్తారు. రాణి భర్త చేరదీస్తాడు. రాణి ఎడబాటును తట్టుకోలేక సర్పరాజు ఒకరోజు రాత్రి ఆమె కేశపాశాలను చుట్టుకుని ఆత్మహత్య చేసుకుంటాడు. మిత్, ఫాంటసీలను మేళవించి వ్రాసిన ఈ నాటకం షికాగో విశ్వవిద్యాలయం విద్యార్థులు తొలిసారి ప్రదర్శించారు. 1989లో ఈ నాటకానికి 'కర్నాటక సాహిత్య అకాడమి' అవార్డు ను ప్రకటించింది.

షికాగోలో ఉన్నప్పుడే ప్రొఫెసర్స్‌తో మేధోమధనంతో పురుడుపోసుకున్న కథా వస్తువులతో 'తలెదండ', 'అగ్నివర్షం' నాటకాలు వ్రాశారు. తలెదండ నాటకం 12వ శతాబ్ధపు చారిత్రక నేపథ్యంలో సాగుతుంది బసవణ్ణ జీవితాన్ని ప్రేరణగా చేసుకుని వ్రాశారు. పుట్టుకకు, జాతికి సంబంధం లేదని, ఏ వృత్తి చేపట్టినా కష్టాన్ని నమ్ముకున్నవాడిదే కైలాసమని, రాజ్యాన్ని ఏలే హక్కు వంశపారంపర్యం కారాదని, శక్తి, బుద్ధి సామర్థ్యం ఉన్నవాడికే రాజ సింహాసనం దక్కాలని ఈ నాటకం ఉద్భోదిస్తుంది. ఈ నాటకంలో సమకాలీన రాజకీయ, సామాజిక పరిస్థితులకు ఎన్నో పోలికలు కనిపించే విధంగా గిరీష్ కర్నాడ్ ఆసక్తికరంగా ఈ నాటకాన్ని వ్రాశారు. 'అగ్ని వర్షం' నాటకాన్ని మహాభారతంలోని పరావశు కథను ఆధారంగా చేసుకుని వ్రాసారు. 1977లో 'ద డ్రీం ఆఫ్ టిప్పుసుల్తాన్' నాటకాన్ని వ్రాశారు. కర్నాడ్ సృజనాత్మక రచనల్లో 'బలి', 'బ్రోకెన్ ఇమేజెస్', 'వెడ్డింగ్ ఆల్బమ్', 'వడక్కల్ బింబ' వంటివి ఆవిష్కరించబడ్డాయి. విజయనగర సామ్రాజ్యపు చివరి రోజులను ఇతివృత్తంగా తీసుకుని ఈ నాటకాన్ని వ్రాశారు.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.102
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

'మిత్' (జానపదుల నమ్మకాలు) సాంప్రదాయాన్ని అనుసరించి నాటకాలు వ్రాసే ప్రఖ్యాత నాటక కర్త 'యూజిన్ ఓపాల్' ప్రభావం గిరీష్ కర్నాడ్ పై కనిపిస్తుంది. జానపద కథలు, నమ్మకాలు కర్నాడ్ వ్రాసిన నాటక ఇతివృత్తాలకు ఆలంబనయ్యాయి. అంతేకాదు చారిత్రక అంశాలను తీసుకుని వాటిని సమకాలీన పరిస్థితులకు అన్వయిస్తూ వ్యంగ్యాత్మకంగా తన రచనలతో కొరడాను ఝుళిపించాడు. ఆయన సత్యదేవ్ ధూబే, అలక్ పదమ్సీ, అల్కాజీ, ఓం శివపురి, నసీరుద్దీన్‌షా, శంకర్‌నాగ్ వంటివారిని నటులుగా పరిచయం చేసారు. ఆయన ఒక నాటక రచయితగాన కాకుండా బహుముఖీనమైన పాత్రలను పోషించాడు. భారతదేశంలో కల్చరల్ పాలసీ తీసుకురావడంలో ప్రత్యేకంగా కృషి చేశారు. సుదీర్ఘ కాలం 'పూణా ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్'కు చైర్మన్‌గా, 'కేంద్ర సంగీత నాటక అకాడమీ' అధ్యక్షులుగా మరియు 'లండన్ నెహ్రూ సెంటర్'లకు సారధ్యం వహించాడు. కర్నాడ్‌కు 'కాళిదాస్ సమ్మాన్', 'గొబ్బి వీరణ్ణ' లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, 'స్వర్ణ కమలం' కేంద్ర సాహిత్య అకాడమీ వంటి అవార్డులు వరించాయి. భారత ప్రభుత్వం 'పద్మశ్రీ', 'పద్మవిభూషణ్'లతో సత్కరంచింది. భారతీయ నాటకరంగంలో ఆయన చేసిన కృషికి 'జ్ఞానపీఠ్' అవార్డు వరించింది.

కర్నాడ్ భార్య సరస్వతీ గణపతి డాక్టర్‌గా సేవలందిస్తూనే సామాజిక కార్యకర్తగా మహిళా సాధికారతకు విశేషంగా సేవలందించారు. ఆయన సంతానం రఘురాం (కొడుకు), రాధాశాల్మలి(కూతురు) ఉన్నారు. అయితే ఈ ప్రతిభా మూర్తి గురించి తెలియని తెలుగువారుండరంటే అతిశయోక్తి కాదు. కర్నాడ్ వ్రాసిన నాటకాలు తెలుగు నాటకరంగంలో ఆధునిక సొబగులకు ఆలంబనయ్యాయి. ఆయన వ్రాసిన అనేక నాటకాలకు హైదరాబాద్ వేదికైంది. సినీ నటుడిగా సుదీర్ఘ ప్రస్థానం తెలుగు సినిమా రంగాన కళాత్మక సృష్టిలో 'ఆనందభైరవి' అయ్యాడు. సా హిత్యకారుడిగా, సామాజిక కార్యకర్తగా హైదరాబాద్‌లో ఎందరో మిత్రులను ప్రోగుచేసుకున్నాడు. ఎంతో ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే గిరీష్‌కర్నాడ్ కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతూ జూన్ 10న కన్నుమూసాడు. ఆయన అస్తమయంతో భారతీయ ఆధునిక నాటకరంగానికి తీరని లోటును మిగిల్చింది.

**ముగింపు:**

భావవ్యక్తీకరణకు ఆటంకం కలిగినప్పుడల్లా ఉద్యమించిన కర్నాడ్ నాటకాన్ని ప్రేమించినంతగా దేనినీ ప్రేమించలేదు. ఓ సందర్భంలో కర్నాడ్ 'తాను నడుస్తున్న కాలంలో నాటక రంగంలో కొంతమంది ఉండేవారు. ఆ సమయంలో నేను ఉండడం ఎంతో అద్భుతమైన సందర్భం' అని పేర్కొంటాడు. అవును. నిజమే ఆరు దశాబ్దాల నాటక ప్రస్థానంలో ఆయన సృజనాత్మక నాటక రచనలు ఎన్నో అద్భుతాలు సృష్టించి కొత్త వెలుగులు పూయించాయి.

వాస్తవానికి గిరీష్‌కర్నాడ్ లేని భారతీయ ఆధునిక నాటకరంగాన్ని ఊహించలేము, కర్నాడ్ జీవన నాటకరంగం నుండి నిష్క్రమించినా ఆయన పాద ముద్రలు భవిష్యత్ తరానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయి.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.102
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

**ఆధారిత గ్రంథాలు:**

1. This is Life at Play : Memoris
2. Girish Karnad Poetics and Aestics
3. Girish Karnad History and Folklore
4. Girish Karnad A contemporary Play Wright
5. Nalugo Goda
6. Hayavadana
7. Tuglak
8. Naga Mandalam
9. Agni Varsham
10. The Place of Girish Karnad
11. Tippu Sultan Ke Khabar
12. Yayathi